మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
శనివారం , 12, సెప్టెంబర్, 2026
తెలుగు డైలీ
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

### విదేశాల్లో చదివే విద్యార్థులకు గుడ్‌న్యూస్ రూ.180 కోట్లు విడుదల చేసిన

# తెలంగాణ సర్కార్

- విదేశాల్లో చదివే విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్ నిధులు విడుదల
- మొత్తం 3,008 మంది విద్యార్థులకు రూ.179.9 కోట్ల కేటాయింపు
- మైనారిటీ విద్యార్థులకు అత్యధికంగా రూ.76.1 కోట్ల విడుదల
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో ఆర్థిక శాఖ చర్యలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు కూడా నిధుల పంపిణీ పూర్తి




తెలంగాణ ప్రభుత్వం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు భారీ ఊరట కల్పించింది. పెండింగ్‌లో ఉన్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.179.9 కోట్లను తాజాగా విడుదల చేసింది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిధుల కేటాయింపు జరిగింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,008 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విడుదలైన నిధుల్లో అత్యధికంగా ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద 1,063 మంది మైనారిటీ విద్యార్థులకు రూ.76.1 కోట్లు కేటాయించారు. అలాగే, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ద్వారా 1,193 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.48.4 కోట్లు, 573 మంది ఎస్టీ విద్యార్థులకు రూ.36.9 కోట్లు, మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యా నిధి కింద 179 మంది బీసీ విద్యార్థులకు రూ.18.4 కోట్లు అందజేయనున్నారు. ఇప్పటికే స్కాలర్‌షిప్‌లు మంజూరైన లబ్ధిదారులందరికీ చెల్లింపులు పూర్తయ్యాయని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో తమ చదువును ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు ఈ నిధులు దోహదపడతాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

### ఒకప్పుడు 'బలహీనత'.. ఇప్పుడు

# 'వృద్ధి ఇంజిన్'.




**న్యూఢిల్లీ :** ఒకప్పుడు 'బలహీనమైన బంధం'గా విమర్శలు ఎదుర్కొన్న భారత్, నేడు అదే కూటమికి 'వృద్ధి ఇంజిన్'గా మారింది. 2012లో ఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగినప్పుడు, అసలు ఈ వర్ధమాన దేశాల కూటమిలో భారత్‌కు స్థానం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. కానీ పద్నాలుగేళ్ల తర్వాత 2026లో విస్తరించిన కూటమికి భారత్ మరోసారి ఆతిథ్యం ఇస్తున్న వేళ, పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు బ్రిక్స్ భవిష్యత్తును నిర్దేశించే కీలక శక్తిగా భారత్ అవతరించింది. 2012 నాటి పరిస్థితులను పరిశీలిస్తే, భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంది. 2012-13లో వృద్ధి రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోయింది, ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలో ఉంది, రూపాయి విలువపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ 'స్టాండర్డ్ ఱ పూర్స్' అయితే, భారత్ తన 'ఇన్వెస్ట్‌మెంట్-గ్రేడ్' సార్వభౌమ రేటింగ్‌ను కోల్పోయే తొలి బ్రిక్ దేశంగా మారవచ్చని హెచ్చరించింది. 'బ్రిక్' అనే పదాన్ని సృష్టించిన ప్రముఖ ఆర్థికవేత్త జిమ్ ఓ'నీల్ సైతం, ఆ నాడు బ్రిక్ దేశాల్లో పెట్టుబడులకు భారత్ అత్యంత ఆకర్షణీయం కాని దేశంగా పేర్కొన్నారు. కొందరైతే భారత్ స్థానంలో ఇండోనేషియాను చేర్చాలనే వాదనలు కూడా వినిపించారు.

### కీలక పరిణామం.. ఢిల్లీ రావాలంటూ కొండా సురేఖకు

# అధిష్ఠానం పిలుపు



**వరంగల్, సెప్టెంబర్ 12:**
మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. ఢిల్లీకి వెంటనే రావాలని ఆమెకు అధిష్ఠానం పెద్దల నుంచి సందేశం అందింది. మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖతో నిన్న (శుక్రవారం) తెలంగాణ పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ స్వయంగా మాట్లాడారు. కొండా సురేఖకు కేబినెట్ స్థాయి పదవి ఇచ్చే యోచనలో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తుంది.

### తెలంగాణ ఆర్థిక ప్రగతికి హైదరాబాద్

# అత్యంత కీలక ప్రాంతం

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:**
హైదరాబాద్ మహానగరానికి డీసెంట్రలైజ్డ్ అడ్మినిస్ట్రేషన్ ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. వేగంగా ఎదుగుతున్న హైదరాబాద్‌ను రాబోయే 20 నుంచి 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నగర పాలనను మార్చాల్సి ఉందన్నారు. శనివారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మరింత చేరువగా, సమర్థవంతంగా, సమన్వయంతో పరిపాలన అందించాలని తెలిపారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా నగర పాలనను తీర్చిదిద్దాలని చెప్పారు. క్యూర్ యాక్ట్- 2026 ప్రధాన ఉద్దేశం ఇదేనని ఆయన స్పష్టం చేశారు. 400 ఏళ్ల చరిత్ర కలిగిన హైదరాబాద్.. ఎన్నో రాజ వంశాలు, సంస్కృతులను కలుపుకుని ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగిందని గుర్తు చేశారు. చార్మినార్



నుంచి హైటెక్ సిటీ వరకు, మూసీ తీరం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు.. హైదరాబాద్ ప్రయాణం గొప్ప పరిణామానికి నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కొన్ని లక్షల జనాభా కలిగిన నగరం ప్రస్తుతం కోటికిపైగా ప్రజలు నివసించే మహానగరంగా విస్తరించిందని ఐటీ మంత్రి చెప్పారు. ఐటీ, ఫార్మా, బయో టెక్నాలజీ, ఏరోస్పేస్, డిఫెన్స్, లైఫ్ సైన్సెస్, డేటా సెంటర్లు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. హైదరాబాద్ గత వైభవాన్ని కాపాడుకోవడంతో పాటు భవిష్యత్ అవసరాలకు సిద్ధం కావాల్సి ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం రూపొందించి ప్రజల ముందు ఉంచిందని వివరించారు. 2034 నాటికి తెలంగాణను ఓ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### తిరుమల సాలకట్ల బ్రహ్మోత్సవాలకు

# సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**అమరావతి, సెప్టెంబర్ 12:**
తిరుమలలో త్వరలో జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు ఆహ్వానించారు. శనివారం ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీటీడీ చైర్మన్, ఈవోతోపాటు బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మీ, జానకీదేవితోపాటు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు టీటీడీ వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ చైర్మన్, ఈవోలతో సీఎం చంద్రబాబు చర్చించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై వారికి సీఎం దిశానిర్దేశం చేశారు. తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరుగుతాయి. ఇక నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 12



నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టీటీడీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మరో వైపు ఈ సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి నిర్వహించే వివిధ వాహన సేవలు, విశేష ఉత్సవాలు, ముఖ్య కార్యక్రమాల వివరాలను భక్తులకు తెలియజేసేందుకు ఇప్పటికే టీటీడీ బుక్ లెట్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# 22ఏ ఉచ్చులో పట్టా భూములు




**హనుమకొండ:** చేతిలో పట్టాదారు పాసుపుస్తకం ఉంది. ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూమి ఉంది. పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ దస్తావేజులు, వారసత్వ పత్రాలు ఉన్నాయి. అయినా ఆ భూమిని అమ్ముకోలేని పరిస్థితి. ఇందుకు కారణం రెవెన్యూ రికార్డుల్లో అది 22ఏ నిషేధిత జాబితాలో కనిపించడం. ప్రభుత్వ, అసైన్డ్ భూముల వివరాల నమోదులో జరిగిన తప్పిదాల కారణంగా వాటికి ఆనుకుని ఉన్న కొన్ని ప్రైవేటు పట్టా భూములు నిషేధిత జాబితాలోకి చేరినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో తమ భూమి ప్రభుత్వ భూమి కాదని నిరూపించుకునేందుకు పాత రికార్డులు చేతబట్టుకుని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి పరిస్థితి నెలకొంది. తప్పు ఎక్కడ జరిగిందో తెలియదు కానీ సరిచేసుకోవడానికి నానా తంటాలు పడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఖైరతాబాద్ వినాయకుడు.. నేటి నుంచి 24వ తేదీ వరకు

# ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్:** అత్యంత ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ బడా గణేశ్ విగ్రహ ప్రతిష్ఠాపన, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాయింట్ కమిషనర్ (ట్రాఫిక్) జోయల్ డేవిస్ కీలక ఆంక్షలు ప్రకటించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 12వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహం జంక్షన్: పీవీ విగ్రహం వైపు నుంచి రాజీవ్ గాంధీ విగ్రహం మీదుగా మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే వాహనాలను రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిరంకారి జంక్షన్ వైపు మళ్లిస్తారు. రాజ్‌దూత్ లేన్: రాజ్



దూత్ లేన్ మీదుగా బడా గణేశ్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను ఇక్బాల్ మినార్ వైపు పంపిస్తారు. మింట్ కాంపౌండ్: మింట్ కాంపౌండ్ మీదుగా ఐమాక్స్ వైపు వెళ్లే వాహనాలను మింట్ కాంపౌండ్ లైన్ వద్ద సెక్రటేరియట్ ఎక్స్ రోడ్డు వైపు, మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే వాహనాలను నెక్లెస్ రోటరీ వద్ద సెక్రటేరియట్ జంక్షన్ లేదా ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు మళ్లిస్తారు.

# ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**బి జె వై ఎం నాయకులు మనోజ్ కుమార్**




**మద్దూరు సెప్టెంబర్ 12, ప్రజా వాణి,**
విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ అసెంబ్లీ ముట్టడి పిలుపునివ్వడంతో పూర్వ ఎబివిపి నాయకులు మనోజ్ కుమార్ ను పోలీసులు తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజల గొంతులను ముందస్తు అరెస్టులతో నొక్కాలని చూస్తే ప్రభుత్వానికి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.మద్దురు పోలీసులు చేపట్టిన ముందస్తు అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరుసగా ముందస్తు అరెస్టులు చేయడం ద్వారా విద్యార్థుల గొంతులను నొక్క లేరని అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రజల కోసం పోరాడుతున్న వారి సంకల్పాన్ని నిర్బంధాలు ఎప్పటికీ దెబ్బతీయలేవనీ అన్నారు.ఎన్ని నిర్బంధాలు, అరెస్టులు చేసినా మేము వెనక్కి తగ్గేది లేదనీ స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ఒక హక్కు అని,ఆ హక్కును ఎవరూ కాలరాయలేరనీ"ఆయన అన్నారు.ప్రభుత్వం అణచివేత ధోరణులను వీడనాడాలని అన్నారు.ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# దేవాలయ భూముల కబ్జాపై భగ్గుమన్న గ్రామస్థులు

**- తక్షణమే సర్వే జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌కు వినతి**



**తొర్రూరు సెప్టెంబర్ 12 (ప్రజావాణి)**
స్థానిక మండలంఅమ్మాపురం గ్రామంలోని విలువైన ఆలయ భూములు అన్యాక్రాంతమవుతుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు శుక్రవారం అమ్మాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో భూముల పరిరక్షణపై ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేసి స్థానిక క్వారీకి విక్రయించారని గ్రామస్థులు బహిరంగంగా ఆరోపించారు దీనితో పాటు అత్యంత పవిత్రమైన శ్రీరాముని ఆలయ భూములు సైతం అన్యాక్రాంతమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆలయ భూములను రక్షించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

మరోవైపు గ్రామంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం గ్రామ ప్రజలంతా ఏకమై స్థానిక గ్రామ సర్పంచ్‌కు ఒక లిఖితపూర్వక వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలోని సర్వే నెంబర్ 7 లో గల పోరంబోకు సీతాముని గుట్ట భూమి అలాగే సర్వే నెంబర్ 9 లో ఉన్న కుంట భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వానికే చెందుతాయని వారు వినతి పత్రంలో స్పష్టం చేశారు. అయితే కొందరు స్వార్థపరులు ఈ ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకుని అవి తమ సొంత భూములంటూ నమ్మబలుకుతూ ఇతరులకు విక్రయిస్తున్నారని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి సర్పంచ్ అంశంపై వెంటనే స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి సర్వే నెంబర్ 7 , 9 భూములను తక్షణమే సర్వే చేయించాలని కోరారు ఈ భూముల హద్దులను ఖచ్చితంగా నిర్ధారించి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని, కోరారు ఈ కార్యక్రమంలో యం. విక్రమ్ రెడ్డి, కే. అచ్చిరెడ్డి, జూలూరి.జగన్, యం. మహబూబ్ రెడ్డి,యం. సురేష్, కే. రమేష్, బి. వీరేష్,యం. ఉపేందర్, యం.రాజు , మెరుగు సమ్మయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పైస లేనిదే ఫైలు కదలడం లేదు

**లిప్రభుత్వ ఉద్యోగుల కనుసైగల్లో ప్రైవేటు ఉద్యోగులు.**



**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (ప్రజావాణి) మంచాల సెప్టెంబర్ 12**
అర్హత లేని వారిని ప్రైవేట్ ఉద్యోగులుగా వారికి కనీస డిగ్రీ పాస్ కానీ వారిని నియమించుకోవడం అదేవిధంగా మధ్యవర్తుల బెడద ఎక్కువగా అయింది. ప్రభుత్వ కార్యాలయంలో ప్రతి చిన్న పనికి డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగుల కంటే ప్రైవేట్ ఉద్యోగులే చలామణి చేస్తున్నారు. డబ్బులు లేకుంటే పని కావడం.గగనమైంది. దీని ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో మండల్ ఆఫీసులో. గ్రామపంచాయతీ మరియు విద్యుత్ ఆఫీసుల దగ్గర కు పేద మధ్యతరగతి వారు ఆఫీస్ లో చుట్టూ వెళ్లడానికి భయపడుతున్నారు. వీరి ఆఫీసులో చుట్టూ తిరగలేక. సామాన్య ప్రజలు. నానా ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది..ఈ విధంగా మధ్యవర్తులు ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా చలామణి అవుతుంది

# కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో కరువు.. మాక్ అసెంబ్లీలో జగదీశ్‌రెడ్డి ధ్వజం




కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే తెలంగాణలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులు గణనీయంగా మారాయని అన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి శ్రీశైలం నీటిని అక్రమంగా తరలించారని విమర్శించారు.బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో రెండు కోట్ల ఎకరాలను సాగులోకి తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దేనని జగదీశ్‌రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపామని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి తొమ్మిది జిల్లాలకు నీరు అందిందని జగదీశ్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మినహా మిగిలిన ఉమ్మడి జిల్లాలకు కాళేశ్వరం నీళ్లు పారాయని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాల్లో కాళేశ్వరం నీళ్లు పొంగిపొర్లాయని చెప్పారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్లోరైడ్‌ను తరిమికొట్టామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్వహణపైనా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఎడమ కాలువ గేట్లను తెరిచిన తర్వాత కుడి కాలువ గేట్లు తెరిచేవారని.. ప్రస్తుతం కుడి కాలువ గేట్లు తెరిచిన తర్వాత ఎడమ కాలువ గేట్లు తెరుస్తున్నారని అన్నారు.పోతిరెడ్డిపాడు నుంచి వెలుగొండ ద్వారా ఆంధ్రప్రదేశ్ అక్రమంగా నీటిని తరలించుకుపోతోందని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. కన్నెపల్లి నుంచి వేల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసిందని, ఇప్పటికే 150 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. కాగా, ఈ మాక్ అసెంబ్లీలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్ర పోషించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు శాసన సభ స్పీకర్‌గా వ్యవహరించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ సభ్యులు సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.

# మావోయిస్టు సభ్యురాలి కోసం 'ఇంటెలిజెన్స్' ఆరా



**అక్కన్నపేట(మెదక్):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన మావోయిస్టు దండకారణ్య సభ్యురాలు కాశబోయిన స్వరూప గురించి హైదరాబాద్ నుంచి వచ్చిన ఇంటలిజెన్స్ అధికారులు ఆరా తీశారు. స్వరూప బంధువులు, గ్రామస్థులను కలిసి ఆమె ఎప్పుడు పార్టీలోకి వెళ్లింది..? వెళ్లినప్పుడు నుంచి ఎప్పుడైనా ఎవరితోనైనా మాట్లాడిందా..? గ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులను కలిసిందా..? ఆమె గురించి ఇంకేమైనా సమాచారం మీకు తెలుసా..?బ్రతికి ఉందో.. మృతి చెందిందో అనే వివరాలను సేకరించారు. ఆమెకు చెందిన కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. స్వరూప చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించడంతో నానమ్మ,తాత దగ్గర పెరిగింది. నానమ్మ, తాత చనిపోగా ఆమె చెల్లి మాత్రమే ఉందని వివరాలను తెలుసుకున్నారు.అలాగే స్వరూప చదువుకున్న పాఠశాలలో ఆమెకు సంబంధించిన ఫోటోలు దొరుకుతాయేమోనని రికార్డులను వెతికారు. ఆమెకు సంబంధించిన వివరాలు దొరకకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. స్వరూప కేసు క్లోజ్ చేసేందుకే వారు వచ్చారని, దూచారం మీకు తెలుసా..?బ్రతికి ఉందో.. మృతి చెందిందో అనే వివరాలను సేకరించారు. ఆమెకు చెందిన కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. స్వరూప చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించడంతో నానమ్మ,తాత దగ్గర పెరిగింది. నానమ్మ, తాత చనిపోగా ఆమె చెల్లి మాత్రమే ఉందని వివరాలను తెలుసుకున్నారు.అలాగే స్వరూప చదువుకున్న పాఠశాలలో ఆమెకు సంబంధించిన ఫోటోలు దొరుకుతాయేమోనని రికార్డులను వెతికారు. ఆమెకు సంబంధించిన వివరాలు దొరకకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. స్వరూప కేసు క్లోజ్ చేసేందుకే వారు దని గతంలో పోలీసులు ప్రకటించారు. దీనికి సంబంధించి ఆమె కుటుంబ సభ్యులు ఎవరైనా ఉన్నారనే వివరాలు తెలుసుకునేందుకే ఇంటెలిజెన్స్ సీఐ మల్లికార్జున్ గౌడ్ బృందం వచ్చినట్లు సమాచారం.

# హైదరాబాద్ ఎమ్మెల్యేలతో సిటీ డెవలప్‌మెంట్‌పై సమావేశం ఏర్పాటు చేయండి:



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ స్పష్టం చేశారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. హైదరాబాద్ ఎమ్మెల్యేలతో సిటీ డెవలప్‌మెంట్‌పై సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై గత ముఖ్యమంత్రిని కోరిన ఆయన సమావేశం పెట్టలేదని పెదవి విరిచారు.సిటీ డెవలప్‌మెంట్‌లో ఎమ్మెల్యేలకు బాధ్యత ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఎమ్మెల్యేలకే నియోజక వర్గ సమస్యలు తెలుస్తాయని అన్నారు. గ్లోబల్ సిటీ కావాలంటే ప్రతి డివిజన్ సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. సిటీలో రహదారులు చాలా వరకు డ్యామేజ్ ఉన్నాయని.. డ్రైనేజ్ సరిగా లేదు వాటి మీద కూడా దృష్టి పెట్టాల్సి ఉందని తెలిపారు. బస్తీల్లో సరఫరా అయ్యే మంచి నీటిలో డ్రైనేజ్ వాటర్ కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ మూడు కార్పొరేషన్లు చేస్తున్నారని.. కానీ మంచి డెవలప్‌మెంట్ కావల్సి ఉందని పేర్కొన్నారు. ఈ మూడు కార్పొరేషన్లపై చర్చ జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్ళు పూర్తయిందని.. ఇంకా 15 నెలల సమయం ఉందని గుర్తు చేశారు. ఈ 15 నెలల్లో మూసీ డెవలప్‌మెంట్ అవుతుందా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఈ వర్క్ నిదానంగా జరుగుతుందని అన్నారు. నగరంలో దోమల బెడద విపరీతంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.20 శాతం ప్రాపర్టీ టాక్స్ పెంచి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు విలువ ఉందో? లేదో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. గతంలో ఓ ఎమ్మెల్యే మీడియా ముందే అధికారులు విలువ ఇవ్వడం లేదని చెప్పారని గుర్తు చేశారు. అధికారులను రిక్వెస్ట్ చేసినా స్పందించడం లేదని ఎమ్మెల్యే రాజా సింగ్ వాపోయారు. పని చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హైదరాబాద్ గ్లోబల్ సిటీ కావాలని చాలా ఏళ్లుగా ప్రజలు కోరుతున్నారని చెప్పారు. ప్రతి సారి గ్లోబల్ సిటీ అవుతుందని అంటున్నారు కానీ అది పేపర్ల వరకే పరిమితం అవుతుందని అసహనం వ్యక్తం చేశారు. తన కల హైదరాబాద్ మంచి గ్లోబల్ సిటీ కావాలని చెప్పుకొచ్చారు. తమతో భేటీ అయి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com